క్లుప్తంగా

అంబలి పంపిణీ శిబిరం ప్రారంభం



అంబలి, మజ్జిగ పంపిణీ చేస్తున్న ముఖ్య అతిథులు

నగరి: పట్టణంలోని ఓంశక్తి ఆలయ నిర్వాహకులు శుక్రవారం అంబలి, మజ్జిగ పంపిణీ శిబిరాన్ని ప్రారంభించారు. ఏటా వేసవి కాలంలో భక్తులకు, బాటసారులకు కార్మికులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కార్యక్రమంలో స్థానిక వైద్యులు భక్తవత్సలం, ఆర్‌వీ మంజుల, నగరి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ యువరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

జాతర్ల ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి

కార్వేటినగరం: గ్రామాల్లో నిర్వహించే జాతర్లు, ఊరేగింపులకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలని తహసీల్దార్ పుష్పకుమారి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గం పరిధిలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున గ్రామాల్లో జాతర్లకు, ఊరేగింపులకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పాలసముద్రం: సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో మండలంలో గంగజాతర్లు, ఊరేగింపులకు ముందస్తు అనుమమతులు తప్పక తీసుకోవాలని తహసీల్దార్ సుబ్బులక్ష్మమ్మ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలో గంగ జాతర, ఉత్సవాలు, చాటింపులు, ప్రచారాలు కానీ చేయరాదని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో శనివారం సబ్ స్టేషన్ల నిర్వహణ నిమిత్తం విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ శేషాద్రి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు మార్పును గమనించాల్సిందిగా కోరారు.

నేడు తుంబపాళెంలో ఎన్నికల ప్రచారం

బంగారుపాళెం: మండలంలోని తుంబపాళెం గ్రామ పంచాయతీలో శనివారం ఉదయం 7 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఈచనేరిపల్లె పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టనున్నట్లు మండల పార్టీ కన్వీనర్ రామచంద్రా రెడ్డి తెలిపారు. పూతలపట్టు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరడం ఖాయం

ఐరాల: పూతలపట్టు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆమె అగరంపల్లెలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ అదనపు పరిశీలకురాలుగా నియమించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను సీఎం చేసేందుకు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తానని తెలిపారు.

కోడ్‌తో అన్నా క్యాంటీన్ మూసివేత

ఐరాల: కోడ్ నిబంధనల మేరకు అన్నా క్యాంటీన్‌ను అధికారులు మూయించి వేశారు. మూసివేశారు. నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో చిన్నయ్య ఆదేశాలతో శుక్రవారం స్థానిక వారపు సంత వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌ను ఎంపీడీఓ వెంకటేశు మూయించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను తప్పక పాటించాలని ఎంపీడీఓ సూచించారు.

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణుడి చిద్విలాసం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు అమ్మవార్లతో కలసి శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామి వారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్యకైంకర్యాలను చేపట్టారు. అనంతరం స్వామి, అమ్మవార్లను సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయంత్రం శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ గోపినాథ్, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

బడుగు వర్గాలకు జగనన్న అండ

- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



జగనన్న సంక్షేమాలను వివరిస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

పెనుమూరు (కార్వేటినగరం): రాష్ట్రంలో జగనన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండి వారి అభ్యున్నతికి నిత్యం కృషి చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. మండలంలోని రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో శుక్రవారం చిప్పారపల్లి, గాంధీపురం, గందపుపాడివారిపల్లి, గొబ్బిళ్లమిట్ట, పాళ్యం కొత్తూరు, యానాదికాలనీ, గోపాలపురం, తలారిపల్లి, రాచరంగయ్యగారిపల్లి, రాజాఇండ్లు, కార్తికేయపురం, బీ అగ్రహారం గ్రామాల్లో రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారు మహా సముద్రం జ్ఞానేంద్రరెడ్డి, సత్యవేడు నియోజకవర్గం పరిశీలకుడు దయాసాగర్‌రెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ సీఎం జగనన్న అధికారం చేపట్టిన తర్వాత కుల, మతం చూడకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలిచారన్నారు. జగనన్న పాలనలో పేద, మధ్య తరగతి కుటుంబాలు చాలా ఆనందంగా ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు బీసీలకు కూడా తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అరాచకాలను గుర్తు చేశారు. అవ్వాతాతలకు ఒకటో తేదీ తెల్లవారక ముందే వృద్ధాప్య పింఛన్ అందుతోందంటే అది వారి పెద్ద కొడుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చలవేనని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడానికి పక్క రాష్ట్రాల నుంచి రౌడీలను రవాణా చేసే పనిలో చంద్రబాబు ఉన్నారని విమర్శించారు. అధికారం ఉన్నంతవరకు ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బాబుకు ఓట్లు అడిగే అర్హతే లేదని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధిని చూసి, తన బిడ్డ కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని ఓటర్లందరూ ఫ్యాను గుర్తుపై ఓటేసి జగనన్నను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

కూటమికి ఓటమి తప్పదు

రాష్ట్ర విదేశీవ్యవహారాల సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డి మాట్లాడుతూ మంచి చేసి ఉంటేనే ఓటు వేయండని అడిగిన ఏకైక సీఎం దేశంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. పేదలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక గుమికూడి వస్తున్నారని, అయినా వారికి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్న చంద్రబాబుకు ఓటు వేయడం మంటే మండుతున్న దీపాన్ని ముద్దుపెట్టుకున్నట్లేనని తెలిపారు.

పూలవర్షం కురిపించిన పార్టీశ్రేణులు

ఎన్నికల ప్రచారానికి గ్రామాలకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామిని, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహా సముద్రం దయాసాగర్‌రెడ్డికి గ్రామాల్లో గజమాలలతో పాటు, పూలవర్షం కురిపించి ఇంటింటా మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమలతారెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామియాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, జిల్లా యువజన కార్యదర్శి దూదిమునేంద్ర, సర్పంచ్‌లు దూది వెంకటేష్, జమున పలువురు పాల్గొన్నారు.

జీవితమంతా ప్రజాసేవకే అంకితం



వేరుశనగ రైతులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

గంగాధర నెల్లూరు: ప్రజా సేవకే నా జీవితం అంకితం.. మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి .. మీలో ఒకరిగా మీ అడుగుజాడల్లో నడుస్తా గంగాధర నెల్లూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. మండలంలోని వేపంజేరి, చిన్న వేపంజేరి, బంగారెడ్డి పల్లి పంచాయతీలోని గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

అపూర్వ స్వాగతం

గ్రామ గ్రామాన అడుగడుగునా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మికి పెద్ద ఎత్తున మంగళ హారతులతో కర్పూర నీరాజనాలతో గజమాలతో, శాలువలతో, పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు డప్పు వాయిద్యాలతో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి జై జగన్ నినాదాలతో ఉత్సాహంగా గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం చేశారు. కృపాలక్ష్మి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు తమ ముంగిటకే అర్హత ప్రామాణికంగా చేరాయని, అవన్నీ మళ్లీ కొనసాగాలంటే సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని, సీఎం జగనన్న ఆశీర్వాదంతో, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, సారథ్యంలో తన తండ్రి నారాయణస్వామి అడుగుజాడల్లో నడుస్తూ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత, పార్టీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముని రాజారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వేల్కూరు బాబు రెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ చిన్నమ్మ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరకనెల్లూరు కోదండన్, వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం, మండల మాజీ కన్వీనర్ సురేందర్ రెడ్డి, వరదరాజుల రెడ్డి పెద్దిరెడ్డి, వేపంజేరి సర్పంచ్ వాసుదేవ రెడ్డి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, చిన్నవేపంజేరి సర్పంచ్ ఝాన్సీలక్ష్మి, సురేష్ రెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, మునస్వామి రెడ్డి, సోషల్ మీడియా లోకేష్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్న వేపంజేరిలో జగనన్న పాటలకు డాన్స్ చేస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు

పరిశుభ్రత పాటించాలి

చిత్తూరు రూరల్: ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలని ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవిరాజు అన్నారు. చిత్తూరు నగరంలోని భరత్‌నగర్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడేను నిర్వహించారు. ఆయన అక్కడి ఇంటి పరిసరాలను పరిశీలించారు. మురుగునీటి కాలువలు, నీటి నిల్వలను చూశారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అపరిశుభ్రంగా ఉంటే కచ్చితంగా రోగాలు ముసురుకుంటాయన్నారు. ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెంది విష జ్వరాలు ప్రబలుతాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, సబ్‌యూనిట్ ఆఫీసర్లు రామకృష్ణ, పీరుసాహెబ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో జపాన్ భక్తులు



శ్రీకాళహస్తి: శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం 16మంది జపాన్ భక్తులు దర్శించుకున్నారు. ఆలయఅధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులు వారిని ఆశీర్వదించారు.

ఆరోగ్య సురక్షలో మెరుగైన వైద్యం

సత్యవేడు: జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాలతో గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందుతోందని దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కన్నావరంలో రెండో విడత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు మురళీకృష్ణ, చంద్రన్, కంటి వైద్య నిపుణులు తేజస్వి కలసి 312 మంది రోగులను పరీక్షించారు. ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎం బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు.11 మందికి కంటి పరీక్షలు, 12 మంది వి ద్యార్థులకు కంటి, గొంతు పరీక్షలు చేశారు. ఎంపీహెచ్‌ఈఓ సుబ్రమణ్యం, సెక్రటరీ వాసు, ఎంఎల్‌హెచ్‌పీ లలిత, ఫార్మాసిస్టు భార్గవి, ఏఎన్‌ఎంలు ఇంద్రాణి, శ్రీదేవి, లావణ్య, యమున, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దపులి గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

పలమనేరు: మండలంలోని మొరంలో నూతనంగా నిర్మించిన పెద్దపులి గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, మహా కుంభాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద శివకోటి, అష్టబంధన ప్రతిష్ట, గోపుర కలశ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ మండలంలోని నాయకులతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మొరం రమేష్, సర్పంచ్ విశ్వనాథ రెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షులు సుభాష్ చంద్రబోష్, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచులు జగన్‌మోహన్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ వెంకటరెడ్డి

నగరి: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున ఎలాంటి సమస్య తలెత్తకూడదని నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్,ఆర్డీవో వెంకటరెడ్డి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం నియోజవర్గంలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి ఆయన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల రోజున చేపట్ట వలసిన అంశాలను ఆయన వివరించారు. పోలింగ్ బూత్‌లో, బూత్ వెలుపల ఏయే ఏర్పాట్లు చేయాలి, పోలింగ్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలను వివరించారు. ఎక్కడా ఎలాంటి సమస్య తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్‌ఐలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఇంటర్‌లో సర్కార్ కళాశాలల ప్రభంజనం



ధనలక్ష్మి, ఆయేషారెజీన, రేష్మ, జయలక్ష్మి, కమలాశ్రీ, దర్శిణి, జయచంద్రన్, గోపిక

పుత్తూరు: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రభంజనం సృష్టించారు. కార్పొరేట్ కళాశాలలకు ఏ మాత్రం తీసిపోకుండా మంచి ఫలితాలు సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ సీఎస్‌ఈలో డి.ధనలక్ష్మి 1000కి గాను 980 మార్కులతో ప్రథమ స్థానాన్ని కై వసం చేసుకొన్నట్లు ప్రిన్సిపల్ ఏ.రఘుపతి తెలిపారు. అలాగే బైబీసీలో ఏఎఫ్.ఆయేషా రజీన్ 1000 మార్కులకు గాను 969, బి.రేష్మ ఎంఎల్‌టీలో 953 మార్కులు, పి.జయలక్ష్మి ఎంపీసీలో 945 మార్కులతో ఆయా గ్రూప్స్‌లో కళాశాల ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నట్లు వివరించారు.

ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో

ఎం.కమలాశ్రీ ఐసీఎస్‌ఈలో 500 మార్కులకు గాను 489తో కళాశాల ప్రథమ స్థానాన్ని కై వసం చేసుకున్నట్లు ప్రిన్సిపల్ ఏ.రఘుపతి తెలిపారు. కె.దర్శిణి ఐఎల్‌ఎంటీలో 500కు గాను 475, టి.శ్రీజ ఐసీఈసీలో 474, ఎం.హేమ ఐఎంపీహెచ్‌డబ్ల్యూలో 474 మార్కులతో సత్తా చాటినట్లు వెల్లడించారు. కళాశాల మొత్తం ఫలితాల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 215 మంది హాజరు కాగా 156 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 251 మంది హాజరు కాగా 132 మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీలను ఆయన అభినందించారు.

ఎస్‌ఆర్‌ఎస్ జూనియర్ కళాశాలలో

వి.బి.జయచంద్రన్ బీఆర్‌ఎంలో 1000 మార్కులకు గాను 948తో కళాశాల ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి తెలిపారు. బైపీసీలో ఏ.మోహన్ 895 మార్కులు, కేవీ గోపిక సీఈసీలో 840 మార్కులు, సీజీ.శివరంజని హెచ్‌ఈసీలో 819 మార్కులతో సత్తా చాటినట్లు వివరించారు. తొలి ఏడాది ఫలితాల్లో ఏ.ప్రేమకుమార్ ఎంపీటీలో 500 మార్కులకు గాను 476, టీఎస్.ఛత్రపతి 462 మార్కులతో సత్తా చాటినట్లు వెల్లడించారు.

చరిత్ర సృష్టించిన జగనన్న సంక్షేమ పాలన



టీకేఎంపేట దళితవాడలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ లత, వైఎస్సార్ సీపీ శ్రేణులు

కార్వేటినగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పాలన చరిత్రలో నిలిచిపోయేలా అందించారని ఎంపీపీ లత అన్నారు. మండల పరిధిలోని టీకేఎంపేట గ్రామంలో శుక్రవారం ఎంపీటీసీ నందిని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో సీఎం జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అందించి అభివృద్ధి చేసి చూపించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన తెల్లవారు జామున తలుపు తట్టి పింఛన్లు అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్నదేనని చెప్పారు. మండలంలో అభివృద్ధి ఖర్చు, సంక్షేమ పథకాల ఖర్చు కలిపితే రూ.500 కోట్లకు పైగా ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో 600 హామీలిచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో నాయకులకు, కార్యకర్తలకే పథకాలు ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి వివరిస్తూ, 2024 ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కళత్తూరు కృపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ క్రమంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, జిల్లా కోశాధికారి ధనంజయరెడ్డి, టెలీకాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి జగదీష్‌రెడ్డి, లోకనాథరెడ్డి, కుప్పారెడ్డి, రంగయ్య, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, ధన్‌రాజ్, శేషాద్రి, రాజారాం మండడి, శ్రీనివాసులు, ఆర్.సుబ్రమణ్యం, వెంకటరత్నం, సాయి. పుత్తూరు ధాము, మురగయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడు రాబర్ట్ మృతి

- ఫోన్‌లో కుటుంబ సభ్యులకు మంత్రి రోజా పరామర్శ



నివాళులర్పిస్తున్న రాంప్రసాద్ రెడ్డి

నింద్ర: మండలంలోని కర్పరవేడు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాబర్ట్ శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం అందుకున్న మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు. మంత్రి రోజా ఫోన్‌లో రాబర్ట్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంకా పరామర్శించిన వారిలో ఎంపీపీ దీప, వైఎస్సార్ సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, వైస్ ఎంపీపీ శుభ, మండల కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, జిల్లా కార్యదర్శి మేరీ, ఎంపీటీసీ సభ్యుడు సభ్యులు విజేష్, సింగిల్ విండో చైర్మన్ మునికృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అనిల్, నాయకులు దామోదరం, రామచంద్రయ్య, రామచంద్రరెడ్డి, సత్యరాజ్, తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్ కుటుంబంపై దాడి





గాయపడిన డ్రైవర్ కాశింబాయ్, పోలీసుల అదుపులో యువకులు

పుత్తూరు: అడ్డుగా ఉన్న వాహనాన్ని తీయ్యాల్సిందిగా అడిగినందుకు పుత్తూరు పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ కాశింబాయ్, అతని కుటుంబ సభ్యులపై శ్రీకాళహస్తికి చెందిన కొందరు యువకులు విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన ఘటన శుక్రవారం మూలకోన వద్ద చోటు చేసుకొంది. బాధితుడి కథనం మేరకు..కాశింబాయ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో మూలకోనకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఆటోకు అడ్డంగా పెట్టిన వాహనాన్ని తీయాల్సిందిగా అక్కడే ఉన్న యువకులను కోరాడు. మద్యం మత్తులో ఉన్న యువకులు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో సుమారు పదిహేను మంది యువకులు కాశింబాయ్‌పై దాడి చేశారు. అడ్డు వచ్చిన ఆయన భార్య, కుమారుడు, కోడలిపైనా దాడి చేశారు. రక్తగాయాలతో పుత్తూరుకు చేరుకున్న కాశింభాయ్ కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన యువకులను స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు విచారిస్తున్నారు.

అత్యధిక మెజారిటీ లక్ష్యం కావాలి



గోపాలకృష్ణాపురం ప్రచారంలో నాయకులు

పుత్తూరు: సార్వత్రిక ఎన్నికల్లో నగరి నుంచి పోటీ చేస్తున్న ఆర్కే రోజా గెలుపు నల్లేరుపై నడకే అయినా అత్యధిక మెజారిటీయే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఏ.సుదర్శన్ పిలుపునిచ్చారు. శుక్రవారం గోపాలకృష్ణాపురంలో మేము సిద్ధం.. మాబూత్ సిద్ధం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి బూత్ పరిధిలో మెజారిటీ వచ్చేలా స్థానిక నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కోరారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి వద్దకు వెళ్లి జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గోవిందస్వామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణమూర్తి, సర్పంచ్ వేలాయుధం, కోఆప్షన్ మెంబర్ రాంబత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 76శాతం ఉత్తీర్ణత



భువనేశ్వరి, పీ.అకీఫా, పీ.లిఖిత, జ్యోతిప్రియ, అజయ్‌కుమార్, ఆర్.చాందిని, యువాంజలి

వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల జరిగిన ఇంటర్ పరీక్షల్లో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ నిర్మలా కుమారి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 72 మందికి గాను 55 మంది ఉత్తీర్ణత అయినట్లు తెల్లడించారు. ఇందులో బైపీసీకి చెందిన పి.భువనేశ్వరి 927 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు చెప్పారు.

కళాశాల టాపర్‌గా అకీఫా

కార్వేటినగరం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల టాపర్‌గా అకీఫా నిలిచిందని రాజా కుమార రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ స్వరూప తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో పీ.అకీఫా 951, పీ.లిఖిత 781 మార్కులు సాధించినట్లు వివరించారు. మొదటి సంవత్సరంలో 28 శాతం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 45 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

పాలసముద్రం: పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ హేమలత తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జ్యోతిప్రియ 805, అజయ్ కుమార్ 776 మార్కులు సాధించారని తెలిపారు.

ఇంటర్‌లో లక్ష్మీనరసింహ ప్రతిభ

కార్వేటినగరం: ఇంటర్ ఫలితాల్లో శ్రీలక్ష్మీనరసింహ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కరస్పాండెంట్ దిలీప్‌కుమార్ అన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆర్.చాందిని 977 మార్కులు, యువాంజలి 952 మార్కులు సాధించినట్లు తెలిపారు. అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్లు ధనంజయరెడ్డి, పురుషోత్తం ,వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ కిశోర్ పాల్గొన్నారు.